# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 11 మార్చి 2025 | పేజీలు 8




# ప్రజావాణి అర్జీలను.. వెంటనే పరిష్కరించాలి..

- సంబంధిత అధికారులతో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- డీఆర్వో హరిప్రియతో కలిసి 55 వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్..

-3 లో




వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు..




వీడియో సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి..

- పంటల పరిరక్షణే ప్రభుత్వ కర్తవ్యం అధికారులు సమన్వయంతో పని చేయాలి..
- చేతికొచ్చిన పంటను కాపాడేందుకు సిపాయిల్లా రంగంలోకి దిగాలి..
- నీటి వనరులు చివరి వరకు అందేలా చూడాలి..
- విద్యుత్ సరఫరాకు డోకాలేదు అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలి..
- క్షేత్ర స్థాయి వాస్తవాలు బాహ్య ప్రపంచానికి వివరించాలని మంత్రి సూచించారు..

-2 లో

# కేసీఆర్ అలా చేసి ఉంటే ఏపీతో సమస్య వచ్చేది కాదు



- బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే సమస్య వచ్చి ఉండేది కాదన్న ముఖ్యమంత్రి
- కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా? అని ప్రశ్న
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తెలియదన్న ముఖ్యమంత్రి

-3 లో

# ఫార్ములా ఈ రేసింగ్ కేసులో ఈ నెల 17న నాకు నోటీసులు ఇస్తారు

- 16వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆ తర్వాత నోటీసులు ఇస్తారన్న కేటీఆర్
- ఫార్ములా ఈ రేసింగ్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసేనని వ్యాఖ్య
- తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని జోస్యం




హైదరాబాద్ పెన్ పవర్:ఫార్ములా ఈ రేసింగ్ కేసులో తనకు మళ్లీ నోటీసులు పంపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. ఈ నెల 16వ తేదీన అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, 17న తనకు నోటీసులు ఇస్తారని ఆయన అన్నారు. తనను విచారణకు పిలిచి నాటకాలు ఆడే అవకాశముందని, ఫార్ములా రేసింగ్ కేసు ముమ్మాటికీ లొట్టపీసు కేసే అన్నారు.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ, ఫార్ములా ఈ రేసింగ్ పోటీలకు రూ. 45 కోట్లు ఖర్చు చేస్తే తప్పు అని చెప్పారని, మరి అందాల పోటీలకు రూ.200 కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు.

మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి జరిగే లాభమేమిటని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ పెడతానని చెబుతున్నారని, అందుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు.తెలంగాణలో త్వరలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ జోస్యం చెప్పారు.

-4 లో

## ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు..

# హాజరైన రేవంత్, మంత్రులు

- నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్
- నామినేషన్ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి
- సీపీఐ నుండి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ తరపున ముగ్గురు అభ్యర్థులు అద్దంకి దయాకర్ ,శంకర్ నాయక్, విజయశాంతి మార్చి 10న అసెంబ్లీలో నామినేషన్ వేశారు. సీఎం రేవంత్ తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పలువురు మంత్రులు నామినేషన్ కార్యక్రమానికి వచ్చారు. సీపీఐ తరపున నెల్లికంటి సత్యం నామినేషన్ వేశారు. ఇక బీఆర్ఎస్ తరపున దాసోజు శ్రవణ్ నామినేషన్ వేశారు. శ్రవణ్ కు మద్దతుగా కేటీఆర్ పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారు. 2025, మార్చి 10తో నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది.

-3 లో

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి..




వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు..




వీడియో సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- పంటల పరిరక్షణే ప్రభుత్వ కర్తవ్యం అధికారులు సమన్వయంతో పని చేయాలి..
- చేతికొచ్చిన పంటను కాపాడేందుకు సిపాయిల్లా రంగంలోకి దిగాలి..
- నీటి వనరులు చివరి వరకు అందేలా చూడాలి..
- విద్యుత్ సరఫరాకు ఢోకాలేదు అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలి..
- క్షేత్ర స్థాయి వాస్తవాలు బాహ్య ప్రపంచానికి వివరించాలని మంత్రి సూచించారు..

### రాజకీయంగా అసత్య ప్రచారాలు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నిజ నిజాలు తెలుసుకోకుండా పంట నష్టం గురించి జరుగుతున్న అసత్య ప్రచారానికి చెక్ పెట్టాలని అన్నారు.. బోర్లు ఎండి పోవడమో, మోటార్లు కాలి పోవడం వంటి పరిణామాలతో పంట నష్టం జరుగుతుందంటూ జరుగుతున్న అసత్య ప్రచారాన్ని రాజకీయంగా వినియోగించుకునేందుకు కొన్ని శక్తులు రంగంలోకి దిగాయన్నారు. ఇటువంటి విషయంలో అధికారులు తక్షణమే రంగంలోకి దిగి నివారణ చర్యలు చేపట్టాలన్నారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 10:** పంటల పరిరక్షణే ప్రభుత్వ కర్తవ్యమని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచే దిశగా..! వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని.! సాగునీరు, విద్యుత్ సరఫరా విషయంలో సంబంధిత జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యాటించి వాస్తవాలను ప్రజలకు వివరించాలని, వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.. సోమవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర వ్యవసాయ శాఖా కార్యదర్శి రఘునందన్ రావు టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్ సి.యం.డి ముషారఫ్ తదితరులతో కలసి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్‌లు,ఎస్.పి లు, వ్యవసాయ శాఖాధికారులు ,విద్యుత్ శాఖాధికారులతో మంత్రి వీడియో సమావేశం నిర్వహించారు..

### సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బంది లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి..

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ పంట మరో 15 రోజుల్లో చేతికి రానున్నందున ఆయా జిల్లాల అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగానికి తోడ్పాటు నందించాలని ఆయన సూచించారు.. యాసంగి పంటకు సాగునీరు చివరికంటూ అందించేందుకు నీటిపారుదల శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.. విద్యుత్ సరఫరాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంతారాలు లేవని ఆయన ప్రకటించారు. కాలువల నీటి సరఫరా అంశంలో ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖాధికారుల సహాకారాన్ని తీసుకోవాలన్నారు..




### అసత్య ప్రచారాలు తిప్పికొట్టండి..

చేతికొచ్చిన పంటను కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.. సాగునీటి విషయంలో అసత్య ప్రచారాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయని ఈ విషయంలో నీటిపారుదల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆయన అధికారులను ఆదేశించారు..

### యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నాం: సీఎస్ శాంతికుమారి..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం రబీ పంట విషయంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా సమగ్ర సమాచారం తెప్పిస్తున్నామని తెలిపారు.. అందులో భాగంగానే నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుని అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయక సాగర్‌కు 1.5 టి.యం.సి నీటిని విడుదల చేయడంతో పాటు పంప్ హౌజ్‌ల మరమ్మతులు చేపట్టినట్లు ఆమె వివరించారు.. ఈ వీడియో సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి కలెక్టర్ గౌతమ్ ఆదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు..

# ప్రజావాణి అర్జీలను.. వెంటనే పరిష్కరించాలి..

## సంబంధిత అధికారులతో మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

## డీఆర్వో హరిప్రియతో కలిసి 55 వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మార్చి 10:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 55 ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు, స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.

వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్డీఒ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు.. హాజరైన రేవంత్, మంత్రులు

- మొదటి పేజి తరువాయి

దీంతో సోమవారం (మార్చి 10) కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మార్చి 20న ఎన్నికలు జరగనున్నాయి. 2025 మార్చి 29తో ఎమ్మెల్యే కోటాలోని 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే.

### అనూహ్యంగా రాములమ్మ పేరు

అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఇదిలా ఉంటే.. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనూహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయ శాంతి నేరుగా ఢిల్లీలోనే పార్టీ అగ్రనేతలతో చర్చలు జరిపి ఎమ్మెల్సీ టికెట్ సాధించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం టికెట్ త్యాగం చేసిన వారికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పార్టీ హైకమాండ్ ప్రియారిటీ ఇచ్చింది. పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి దయాకర్ తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ వదులుకోగా.. విజయ శాంతి మెదక్ ఎంపీ టికెట్ రేసు నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలోనే వీరి త్యాగాలను గుర్తించిన అధిష్టానం.. ఎమ్మెల్సీగా చాన్స్ ఇచ్చింది.

# కేసీఆర్ అలా చేసి ఉంటే ఏపీతో సమస్య వచ్చేది కాదు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తయి ఉంటే, ప్రస్తుతం నీటి విషయమై ఆంధ్రప్రదేశ్‌తో సమస్యలు తలెత్తేవి కావని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే కేసీఆర్‌ను గద్దె దించి తాము అధికారంలోకి వచ్చామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, పోటీ పరీక్షల ఫలితాలకు, రిజర్వేషన్లకు ఎటువంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. మంద కృష్ణ మాదిగ బీజేపీ నాయకుడిలా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడో విడుదలైన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అంశం వర్తించదని గుర్తించాలని సూచించారు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఆయన హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తనకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ మేరకు నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీకి వెళతామని, నిధుల కోసం వెళితే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు.

## 15 నెలల్లో రూ.1,50,000,00,00,000 అప్పు... రేవంత్ సర్కారుపై కవిత విమర్శనాస్త్రాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు గడిచినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. 15 నెలల్లో రూ.1,50,000,00,00,000 అప్పు అంటూ ట్వీట్ చేశారు.రాష్ట్రం ?1.5 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సహాయం, వివాహం చేసుకునే మహిళలకు 10 గ్రాముల బంగారం, యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, ?4,000 పెన్షన్ వంటి కీలక వాగ్దానాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. "రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు, కానీ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ చేతిలో దారుణంగా మోసపోయారు. 420 వాగ్దానాలు ఇచ్చారు... అమలు చేసింది సున్నా. ?1.5 లక్షల కోట్లు ఆవిరయ్యాయి" అంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రజలకు అందాల్సిన డబ్బు ఎక్కడికి పోయిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "ఇంత భారీగా అప్పులు చేసి, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటు" అని ఆమె విమర్శించారు.

## ప్రాణాలు అంటే లెక్క లేదా..? ఒక చేత్తో పబ్జీ గేమ్.. మరో చేత్తో క్యాబ్ డ్రైవింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:**రోడ్డుపై ముందు వెహికల్స్.. కారులో వెనక ప్యాసింజర్.. డ్రైవింగ్ సీటులో కూర్చొన్న క్యాబ్ డ్రైవర్ ఇవేవి పట్టించుకోకుండా ఎంచక్కా పబ్జీ గేమ్ ఆడుతూ చిల్ అయ్యాడు. ఓ చేయి స్టీరింగ్?పై.. మరో చేతితో పబ్జీ ఆడుతూ క్యాబ్ డ్రైవ్ చేశాడు. వెనక కూర్చొన్న ప్యాసింజర్ డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడొద్దని హెచ్చరించినా.. చెప్పేది నాకు కాదులే అన్నట్లుగా ఆ క్యాబ్ డ్రైవర్ అలాగే గేమ్ ఆడుతూనే క్యాబ్ డ్రైవ్ చేశాడు. ఈ ఘటన తెలంగాణ రాజధాని హైదరాబాద్?లో వెలుగులోకి వచ్చింది. డ్రైవర్ క్యాబ్ డ్రైవ్ చేస్తూనే పబ్జీ ఆడిన వీడియోను ఓ నెటిజన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో ప్రకారం.. ఓ వ్యక్తి క్యాబ్ డ్రైవ్ చేస్తూ పబ్జీ గేమ్ ఆడుతున్నాడు. కారులో వెనక కూర్చొన్న మరో వ్యక్తి దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వీడియో తీస్తున్న ప్రయాణీకుడు.. ఉబర్‌కు ఫిర్యాదు చేస్తానని డ్రైవర్‌ను హెచ్చరించిన అతడు పట్టించుకోకుండా అలాగే గేమ్ ఆడాడని తెలిపాడు. దీనివల్ల తన ప్రాణానికే కాకుండా.. ప్రయాణీకులకు మరియు రోడ్లపై ఉన్న ప్రజలకు కూడా ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ వీడియో చూసిన నెటిజన్లు సదరు క్యాబ్ డ్రైవర్?పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల భద్రతా గురించి ఆలోచించకుండాగేమ్ ఆడుతూ ప్రమాదకరంగా కారు డ్రైవ్ చేస్తూ డ్రైవర్?పై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. ఆ డ్రైవర్?కు చికెన్ డిన్నర్ జైలులో ఉంటుందని కామెంట్ చేశాడు. మరో నెటిజన్ స్పందిస్తూ "ఖచ్చితంగా ఇది ఫన్నీ కాదు. ప్రయాణీకుల భద్రత ప్రమాదంలో ఉంది. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని" కోరాడు. "నేనైతే ఆ క్యాబ్ డ్రైవర్?కు గేమ్ ఆడకని స్పష్టంగా చెప్పేవాడిని. అయినప్పటికీ ఆపకపోతే ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసేవాడిని' అని మరో నెటిజన్ కామెంట్ చేశాడు. ఈ ఘటనపై అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఇంకా స్పందించలేదు.

## ఫార్ములా ఈ రేసింగ్ కేసులో ఈ నెల 17న నాకు నోటీసులు ఇస్తారు

- మొదటి పేజి తరువాయి

ఉప ఎన్నికలు రాబోతున్నందునే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు చెప్పారు. ఉన్న బలంతోనే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి పదేపదే అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాలు అబద్ధాలు, బుకాయింపులతో సాగుతున్నాయని అన్నారు.

## రేవంత్ రెడ్డికి కనీసం మానవత్వం లేకుండా పోయింది: కేటీఆర్ ఆగ్రహం

- ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని మృతిపై కేటీఆర్ విచారం
- గురుకులాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శ
- గురుకులాల్లో వరుస మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అన్న కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణ మృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కనీసం మానవత్వం లేకుండా పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. గురుకులాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య చక్రం అనే తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. కళ్ల ముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదించారని, వారిని ఓదార్చాల్సింది పోయి, పోలీసులు అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమన్నారు.

రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా ప్రవర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఈ దాష్టీకానికి విద్యా శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే బాధ్యత అన్నారు. హోంమంత్రిగా కూడా ఆయన విఫలమయ్యారని అన్నారు. 14 నెలల కాలంలోనే రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం దేశ చరిత్రలో చీకటి అధ్యాయమన్నారు. ముఖ్యమంత్రి పూర్తి అసమర్థత వల్ల జరుగుతున్న ఈ వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కనీసం మంచి భోజనం పెట్టడం చేతకాని ప్రభుత్వం... చివరకు వారి ప్రాణాలను తీసిందని అన్నారు.

## అంతా అమృతే చేసింది.. కోర్టు తీర్పు తర్వాత అమృత చెల్లి ఆందోళన





**హైదరాబాద్ పెన్ పవర్:**2018లో సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సోమవారం ( మార్చి 10 ) సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో %ూ%2 గా ఉన్న సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధించిన కోర్టు, మిగతా ఆరుగురు నిందితులకు జీవితఖైదు విధించింది. కోర్టు జీవితఖైదు విధించిన దోషుల్లో అమృత బాబాయ్ శ్రవణ్ రావు కూడా ఉన్నారు. ఈ కేసులో %ూ%6 గా ఉన్నారు శ్రవణ్ రావు. ఈ క్రమంలో ప్రణయ్ హత్య కేసుతో శ్రవణ్ రావుకు సంబంధం లేదని అతని కుటుంబసభ్యులు కోర్టు ఎదుట ఆందోళనకు దిగారు. ఈ కేసుతో తన తండ్రికి సంబంధం లేదని.. అంతా అమృతే చేసిందని ఆరోపించింది శ్రవణ్ రావు కూతురు, అమృత చెల్లి ( బాబాయ్ కూతురు ).

తన తండ్రి తప్పు చేయలేదని.. అమృత చెల్లి బోరున విలపించింది. ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేకున్నా అమృత తన తండ్రిని కావాలనే ఇరికించిందని ఆరోపించింది శ్రవణ్ రావు కూతురు.. దీనికి అంతటికి కారణం అమృతనే అని.. ఆవేదన వ్యక్తం చేసింది. ప్రణయ్ హత్యతో శ్రవణ్ రావుకు సంబంధం లేదని ఆయన కుటుంబం మొదటి నుంచి వాదిస్తోంది.

కాగా.. తన కొడుకు ప్రణయ్ హత్య కేసు తీర్పుతో ఇకనైనా పరువు హత్యలు ఆగిపోవాలని ప్రణయ్ తండ్రి పెరుమాల బాలస్వామి అన్నారు. దేశంలో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ ప్రణయ్ మర్డర్ కేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ సెషన్ కోర్టు సోమవారం (మార్చి 10) తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ఏ2 నిందితుడు సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధించిన న్యాయస్థానం.. మిగిలిన దోషులకు జీవిత ఖైదు విధించింది. ఈ కేసు తీర్పు వెలువడిన నేపథ్యంలో ప్రణయ్ తండ్రి పెరుమాల బాలస్వామి మీడియాతో మాట్లాడారు. నల్గొండ కోర్టు ఈరోజు ఇచ్చిన తీర్పు నేరస్తులకు కనువిప్పు కలగాలని అన్నారు

ఈ తీర్పుతో దోషులు కుటుంబాలు కూడా బాధపడుతుంటాయి.. కానీ ఈ రకమైన హత్యలకు పాల్పడడం విచారకరమని అన్నారు. ఏదైనా ఉంటే చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఐదున్నర సంవత్సరాలు కోర్టు తీర్పుకై వేచి చూశామని.. ఈ తీర్పుతో తృప్తి చెందామని తెలిపారు. మొదటి నుంచి కేసుకు పూర్తిస్థాయిలో సహకరించిన డీఎస్పీ శ్రీనివాస్?కి కృతజ్ఞతలు.. వందమంది సాక్షులతో.. 1600ల పేజీల చార్జిషీట్?తో అప్పటి ఎస్పీ రంగనాథ్ ఆధ్వర్యంలో కేసును నిక్కచ్చిగా విచారించారన్నారు ప్రణయ్ తండ్రి బాలస్వామి.

# ఆ తల్లి బాధ చూసి బెయిల్ ఇస్తున్నాం.. యువతను నిందించి ఏం ఉపయోగం : కోర్టు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ పెన్ పవర్:తల్లిపై కత్తితో దాడి చేసిన యువకుడికి బెయిల్ మంజూరు చేసింది కేరళ హైకోర్టు. న్యూఇయర్ సెలబ్రేషన్స్ కోసం డబ్బులు ఇవ్వలేదని తల్లిపై దాడి చేశాడు 25ఏళ్ళ సమ్మిల్. సమ్మిల్ కి బెయిల్ మంజూరు చేసిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను నిందించి ఏం ఉపయోగం లేదని.. తమ పిల్లల ప్రవర్తన, నడవడికపై తల్లిదండ్రులు ఎప్పుడూ నిఘా ఉంచాలని వ్యాఖ్యానించింది కోర్టు. సమ్మిల్ బెయిల్ పిటిషన్ పై విచారణ జరిపిన పీవీ కున్ని కృష్ణన్ నేతృత్వంలో సింగిల్ జడ్జి బెంచ్ ఈమేరకు వ్యాఖ్యలు చేసింది. ఈ తరం యువత మానసిక స్థితి పట్ల ఆవేదన వ్యక్తం చేసిన కోర్టు.. ఈ కేసులో తల్లి ఆవేదన చూసి బెయిల్ ఇస్తున్నామని.. ఇలాంటి విషయాల్లో యువతను నిందించి ఉపయోగం లేదని అభిప్రాయపడింది.

**న్యూఇయర్ రోజు ఏం జరిగింది:**

న్యూఇయర్ సెలబ్రేట్ చేసుకునేందుకు సమ్మిల్ తల్లిని డబ్బులు డిమాండ్ చేశాడు. డబ్బులు ఇచ్చేందుకు తల్లి ఒప్పుకోకపోవడంతో ఇంట్లో నుండి కోపంగా వెళ్లిపోయిన సమ్మిల్ తిరిగి ఇంటికి వచ్చి కత్తితో తల్లిపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో సమ్మిల్ తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో 2025 జనవరి 1న సమ్మిల్ ను అరెస్ట్ చేసిన పోలీసులు సమ్మిల్ ను జైలుకు తరలించారు.

అయితే.. తన కొడుకును జైల్లో చూడలేకపోతున్నానని... బెయిల్ మంజూరు చేయమని కోరుతూ తల్లి పిటిషన్ దాఖలు చేయడంతో నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది కోర్టు. తల్లి పిటిషన్ పై విచారణ సమయంలో కీలక వ్యాఖ్యలు చేసింది కోర్టు. ఈ బెయిల్ పిటిషన్లో ఒక తల్లి ఆవేదన, కన్నీళ్లు ఉన్నాయని.. ఆమె ఒంటిపై కొడుకు చేసిన గాయాలు ఇంకా మానకపోయినా తల్లి ప్రేమ ఆ గాయాలను అధిగమించిందని భావిస్తున్నట్లు పేర్కొంది ధర్మాసనం. తల్లి ఆవేదన చూసి బెయిల్ మంజూరు చేస్తున్నామని.. యువత ఆలోచనాతీరు ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది కోర్టు. ఈ విషయంలో కేవలం యువతను నిందించి లాభం లేదని.. యువత ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా ఎంతో అవసరమని పేర్కొంది కోర్టు.

# జగ్గా రెడ్డా మజాకానా.. సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్న మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే.. పవర్ ఫుల్‌గా ఫస్ట్ లుక్ పోస్టర్




హైదరాబాద్ పెన్ పవర్:సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెరంగేట్రం చేస్తున్నారు. ఈ మూవీ 'జగ్గారెడ్డి' టైటిల్‌తోనే రానుంది. లవ్ ఆఫ్ వార్ అనే ట్యాగ్‌లైన్ ఉంది. ఇందుకు సంబంధించిన పోస్టర్ ఇవాళ మార్చి 10న విడుదలైంది. ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ పవర్ ఫుల్ గా ఉంది.

సాధారణంగా జగ్గారెడ్డి.. రూటే సపరేట్ అన్నట్టు తన ఆహార్యం ఉంటుంది. స్టేజీలపై జగ్గారెడ్డి మాట్లాడే పదునైన మాటలు, ఇంకొన్ని సార్లు అతన్ని నుండే వచ్చే సెన్సేషనల్ కామెంట్లు.. ఇలా ప్రతిదీ తన పవర్ ఫుల్ ఇజాన్ని గుర్తుచేస్తాయి. ఇపుడు ఆయన నుండి ఓ పవర్ ఫుల్ సినిమా వస్తుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.

ఇటీవలే మీడియాతో చిట్ చాట్ లో సినిమా రంగంలోకి ఎంట్రీ విషయాన్ని జగ్గారెడ్డి ప్రస్తావించారు. తన ఒరిజనల్ క్యారెక్టర్?కు ఈ సినిమాలోని రోల్ అద్దం పట్టనుందని, అందుకే నటిస్తానని ప్రకటించారు. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిల అనుమతి తోనే సినిమాలో నటిస్తున్నట్టు తెలిపారు.

ఈ ఉగాదికి స్టోరీ వింటానని, వచ్చే ఉగాదికి సినిమా విడుదలవుతుందని చెప్పారు. ఒక వ్యక్తి తనను కలిసి.. తన క్యారెక్టర్?కు తగ్గట్టు రోల్?తో ఉందని చెప్పాడని పేర్కొన్నారు. సినిమాలో నటించాలని అడిగారన్నారు. ఇంటర్వెల్?కు ముందు మొదలయ్యే తన పాత్ర చివరి వరకు ఉంటుందని తెలిపారు. ఈ సినిమాకు వద్ది రామానుజం దర్శకత్వం వహిస్తున్నారు. కథ, స్క్రీన్?ప్లే కూడా ఆయనే. ఇకపోతే.. ఓ యువ జంట ప్రేమ కథ ఆధారంగా ఈ చిత్రం సాగుతుంది. వారిని సంరక్షించే నాయకుడిగా జగ్గారెడ్డి నటించనున్నారని తెలుస్తోంది. అలాగే, పొలిటీషియన్ అద్దంకి దయాకర్ లీడ్ రోల్‌లో బొమ్మకు మురళి తెరకెక్కించిన 'ఇండియా ఫైల్స్' చిత్రం త్వరలో విడుదలవుతోంది. ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందించనున్నారు. ఇందు అద్దంకి దయాకర్ సరసన.. ప్రముఖ నటి ఇంద్రజ నటిస్తుంది. పలువురు రాజకీయ నేతలు కూడా నటిస్తున్నట్టు సమాచారం.

# టీడీపీ ఎంపీ బంపరాఫర్ : మూడో బిడ్డకు 50 వేలు.. అబ్బాయి అయితే ఆవు, దూడ




హైదరాబాద్ పెన్ పవర్:జనాభా పెరుగుదలపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.. డీలిమిటేషన్ ఆధారంగా పార్లమెంటరీ నియోజక వర్గాల పునర్విభజన అంశం తెరపైకి రావడంతో జనాభా పెరుగుదలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ వంటి ప్రముఖులు కూడా జనాభా పెరుగుదల అవసరమని వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా..సీఎం చంద్రబాబు వ్యాఖ్యల స్ఫూర్తితో విజయనగరం ఎంపీ అప్పలనాయుడు సంచలన ప్రకటన చేశారు. ఎవరికైనా మూడో సారి ఆడ బిడ్డ జన్మిస్తే అమ్మాయి పేరిట రూ. 50వేలు డిపాజిట్ చేస్తానని ప్రకటించారు ఎంపీ. మూడోసారి ఆడబిడ్డ పుడితే రూ. 50వేలు, మగబిడ్డ అయితే ఆవు, దూడ బహుమతిగా ఇస్తానని ప్రకటించారు ఎంపీ అప్పలనాయుడు. జనాభా పెరుగుదల కోసం ఎక్కువమంది పిల్లలను కనాలంటూ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యల స్ఫూర్తితో ఎంపీ ఈమేరకు సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తనకు ప్రతి నెల వచ్చే రూ. 3లక్షల జీతంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు ఎంపీ అప్పలనాయుడు.

ఈ కార్యక్రమాన్ని ఎంపీగా ఉన్నంతవరకే కాదని.. శాశ్వతంగా కొనసాగిస్తానని తెలిపారు ఎంపీ. తనకు ఆరుగురు అక్క చెల్లెల్లు, ఒక కుమార్తె ఉన్నారని.. తమ కుటుంబంలో ఇంతమంది మహిళలు ఉండటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఎంపీ. తమ కుటుంబంలోని మహిళలు చూపిస్తున్న ప్రేమాభిమానాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఎంపీ అప్పలనాయుడు.

సైకిల్ మీద పార్లమెంట్ సమావేశాలకు హాజరై అందరి దృష్టిని ఆకర్షించిన ఎంపీ అప్పలనాయుడు తాజా ప్రకటనతో మరోసారి వార్తల్లో నిలిచారు. మరి, విజయనగరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్న ఎంపీ నిర్ణయం ఏమేరకు వర్కౌట్ అవుతుందో వేచి చూడాలి.

# ఘనంగా శ్యామ్ బాబా శోభా యాత్ర

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్‌లో సోమవారం శ్రీ శ్యామ్ బాబా నిషాన్ శోభా యాత్రా ఎంతో ఘనంగా నిర్వహించారు. గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం, శ్రీ శ్యామ్ మిత్ర మండల్ అత్తాపూర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శోభ యాత్రా లో ఈ సారి వందలాది సంఖ్యలో మహిళలు, పురుషులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు...అత్తాపూర్ నుంచి ప్రారంభమైన ఈ శోభా యాత్రా బహాదుర్పురా, పురానా పుల్, జుమేరాత్ బాజార్, బేగం గమ్ బజార్, నుంచి కాచిగూడా శ్యామ్ బాబా ఆలయం వరకు వెళ్ళింది. మార్గ మధ్యంలో అనేక స్వచ్ఛంద సంస్థలు శోభా యాత్రా కు ఘన స్వాగతం పలికారు. విశ్వ వ్యాప్తంగా అందరు శాంతి యుతంగా ఉండాలని, మానవులందరూ కలిసి మెలిసి ఉండాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ శోభా యాత్రా నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## స్విగ్గీలో ఫాస్టింగ్ మోడ్.. ఉపవాసం ఉండేవారికి స్పెషల్ ఫీచర్..




హైదరాబాద్ పెన్ పవర్:జొమాటో, స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ యాప్స్ గురించి తెలియనివారు ఉండరు. వంటింట్లో వండడం మానేసి.. యాప్ లో ఆర్డర్ చేయటానికి అలవాటు పడ్డారు సిటీ జనం. ఆకలిగా లేకపోయినా ఫుడ్ డెలివరీ యాప్ నోటిఫికేషన్ చూసి టెంప్ట్ అయ్యి ఏదో ఒకటి ఆర్డర్ చేసే రేంజ్ అడిక్ట్ అయ్యారు జనం. ఫుడ్ డెలివరీ యాప్ నోటిఫికేషన్స్ బాగా డిస్టర్బ్ చేస్తున్నాయని చాలా మంది కంప్లైంట్ చేస్తుంటారు.నోటిఫికేషన్స్ తో విసిగిపోయిన చాలామంది యాప్ ని అన్ ఇన్స్టాల్ కూడా చేసేస్తుంటారు. ఈ సమస్యకు చెక్ చెప్పేందుకు కొత్త ఫీచర్ ని తీసుకొచ్చింది స్విగ్గీ. రంజాన్ లాంటి పండగల సమయాల్లో ఉపవాసం ఉండేవారి కోసం ప్రత్యేకంగా ఫాస్టింగ్ మోడ్ ఫీచర్ ని తీసుకొచ్చింది స్విగ్గీ.

**ఫాస్టింగ్ మోడ్ ప్రత్యేకత ఏంటి:**

రంజాన్, దసరా లాంటి పండగల సమయాల్లో ఉపవాసం ఉండేవారి కోసం ప్రత్యేకంగా ఫాస్టింగ్ మోడ్ ఫీచర్ ని తీసుకొచ్చింది స్విగ్గీ. రంజాన్ సమయంలో ఉపవాసం ఉండేవారు ఈ ఆప్షన్ ని ఆన్ చేస్తే.. తెల్లవారు జాము నుంచి సాయంత్రం 4 గంటల తర్వాత ఉపవాసం ముగిసే వరకు యాప్ నుంచి ఎలాంటి నోటిఫికేషన్స్ రావు. తిరిగి ఉపవాస సమయం ముగిసాక.. యూజర్లు ఆఫ్ చేయకుండానే ఈ ఫీచర్ ఆఫ్ అయ్యి.. రంజాన్ స్పెషల్ ఫుడ్స్ పై ఉన్న ఆఫర్స్, స్పెషల్ డిషెస్ తో కూడిన నోటిఫికేషన్స్ వస్తాయి. దసరా, దీపావళి, లాంటి ఇతర పండగల సమయాల్లో కూడా ఫాస్టింగ్ మోడ్ ఫీచర్ ఇలాగే పని చేస్తుంది. ఏదేమైనా స్విగ్గీ ఐడియా సూపర్ గా ఉందనే చెప్పాలి.. ఫాస్టింగ్ సమయాల్లో యాప్ ని అన్ ఇన్స్టాల్ చేయకుండా ఉండటంతో పాటు ఉపవాస సమయం ముగిసాక స్పెషల్ ఆఫర్స్ తో కస్టమర్లను అట్రాక్ట్ చేసేలా ఉంది ఫాస్టింగ్ మోడ్.

## సీఎం రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం

హైదరాబాద్ పెన్ పవర్: జాతీయ మీడియా ముందు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం పరువు తీస్తున్నాడని ఓయూ జేఏసి అధ్యక్షుడు ఎల్చల దత్తాత్రేయ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన వ్యక్తం చేసి సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. రంగంలోకి దిగిన పోలీసులు దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ జాతీయ మీడియా ముందు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ దివాలా తీసింది అని తెలంగాణ రాష్ట్రాన్ని అవమానపరచడమే అని ధ్వజమెత్తారు. తక్షణమే రేవంత్ రెడ్డి ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఉన్న ఆర్థిక వనరుల మీద తెలంగాణకు వచ్చే రాబడుల మీద సరైన అవగాహన లేదని వెంటనే అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.

# ప్రణయ్ హత్య కేసులో తీర్పుపై స్పందించిన తండ్రి బాలస్వామి

- ఈ తీర్పుతో కనువిప్పు కలగాలన్న ప్రణయ్ తండ్రి
- ప్రణయ్ లేని లోటును ఎవరూ తీర్చలేరన్న బాలస్వామి
- ఏదైనా సమస్య ఉంటే చర్చించుకొని పరిష్కరించుకోవాలి తప్ప హత్యలు సరికాదని వ్యాఖ్య



హైదరాబాద్ పెన్ పవర్:2018లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నిందితులకు శిక్ష ఖరారు చేస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు వెలువరించిన తీర్పుపై తండ్రి బాలస్వామి స్పందించారు. ప్రణయ్ హత్య కేసులో ఏ2 నిందితుడు సుభాష్ కుమార్ శర్మకు ఉరిశిక్షను, మిగిలిన నిందితులకు జీవితఖైదు విధిస్తూ కోర్టు తీర్పును వెలువరించింది. ఈ తీర్పుపై ప్రణయ్ తండ్రి బాలస్వామి స్పందించారు.


ఈ తీర్పుతో నేరస్తులకు కనువిప్పు కలగాలని అన్నారు. ప్రణయ్ హత్యతో తాము చాలా కోల్పోయామని, ఇలాంటి హత్యలు జరగడం విచారకరమని అన్నారు. ఈ తీర్పుతో అయినా పరువు హత్యలు ఆగిపోవాలని ఆకాంక్షించారు. తన కొడుకు ప్రణయ్ హత్య జరిగినప్పుడు ఇదే చివరిది కావాలని కోరుకుంటూ 'జస్టిస్ ఫర్ ప్రణయ్' పేరిట పోరాటం చేశామని గుర్తు చేశారు. కానీ ఆ తర్వాత కూడా పలు హత్యలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులాన్ని పట్టుకొని వేలాడే వారికి, కుల దురహంకారంతో కూతుళ్లను చంపుకునే వారికి ఈ తీర్పు కనువిప్పు కావాలని కోరుకుంటున్నామని అన్నారు. ప్రణయ్ హత్యతో తమకు కొడుకు లేకుండా, అమృతకు భర్త లేకుండా పోయాడని, మారుతిరావు కూడా ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు.

ఈ కేసులోని ఏడుగురు నేరస్తులకు జైలుశిక్ష పడిందని, వీరికి శిక్షపడినందుకు వారి కుటుంబాలు కూడా బాధపడుతూనే ఉంటాయని, కాబట్టి సుపారి తీసుకొని హత్యలు చేసే వారికి ఇది ఒక కనువిప్పు కావాలని ఆయన అన్నారు. ఏదైనా సమస్య ఉంటే చర్చించుకొని, పరిష్కరించుకోవాలని వ్యాఖ్యానించారు. కానీ హత్యలు సరికాదని అన్నారు. న్యాయం కోసం పోరాడుతున్న తమను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు చేసినప్పటికీ తలొగ్గలేదని అన్నారు.

ఈ కేసు విచారణ ఆలస్యమవుతుందని చాలామంది అనుమానం వ్యక్తం చేశారని, కానీ పోలీసులు పకడ్బందీగా ఛార్జిషీట్ దాఖలు చేశారని కొనియాడారు. ఈ కేసులో న్యాయం జరగడానికి నాటి ఎస్పీ రంగనాథ్ కూడా సహకరించారని అన్నారు. ఈరోజు వచ్చిన తీర్పుతో న్యాయం జరిగిందని అన్నారు. మీకు న్యాయం జరిగినందుకు సంతోషంగా ఉందా? అని అందరూ అడుగుతున్నారని, కానీ కొడుకులేని లోటును ఎవరూ తీర్చలేరని కంటతడి పెట్టారు.

## తలకాయ నొప్పి తగ్గించే ఈ ట్యాబ్లెట్.. క్యాన్సర్ కణాలను చంపేస్తుందా..!

హైదరాబాద్ పెన్ పవర్:తలనొప్పిగా ఉన్నా.. ఒళ్లు నొప్పులుగా ఉన్నా.. జలుబు అయినా.. జ్వరం అయినా కామన్ గా ఓ ట్యాబ్లెట్ వాడతారు చాలా మంది.. అదే యాస్పిరిన్.. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తో సంబంధం లేకుండా మెడికల్ షాపునకు వెళ్లి.. ఈ ట్యాబ్లెట్ కొని వేసుకోవటం చాలా చాలా మందికి అలవాటునే.. ఇక జలుబు, జ్వరం.. ముఖ్యంగా తలకాయ నొప్పిగా ఉంటే ఆస్పిరిన్ ట్యాబ్లెట్ వేసుకోవటం కామన్.. ఇలాంటి ట్యాబ్లెట్ పై ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. కారణం.. ఈ ట్యాబ్లెట్ లోని మందుకు కొన్ని క్యాన్సర్ కణాలను చంపే పవర్ ఉందంట.. అదే విధంగా క్యాన్సర్ కణాల వ్యాప్తిని అరికట్టటంలోనూ ఈ ఆస్పిరిన్ ట్యాబ్లెట్ పని చేస్తున్నట్లు ఇటీవల జరిగిన పరిశోధనల్లో స్పష్టమైనట్లు నేచర్ అనే పత్రిక కథనాన్ని ప్రచురించింది.ఆస్పిరిన్ ట్యాబ్లెట్ వాడటం వలన బాడీలో ఇమ్యూన్ సిస్టం (రోగనిరోధక శక్తి) పెంచడం వలన కొన్ని క్యాన్సర్ కణాలను తగ్గిస్తుందని స్టడీలో తేలింది. క్యాన్సర్ తో బాధపడుతున్న పేషెంట్స్ క్రమం తప్పకుండా తక్కువ డోస్ తో కూడిన ఆస్పిరిన్ ట్యాబ్లెట్స్ వాడటం వలన.. బ్రెస్ట్, ప్రోస్టేట్, ప్రేగు సంబంధిత క్యాన్సర్ కణాల వ్యాప్తిని తగ్గించిందని పరిశోధనల్లో తేలింది . అయితే ఈ మూడు ప్లేస్ లలో మొదలయ్యే క్యాన్సర్.. బాడీ అంతా పాకడంతోనే 90 శాతం మంది చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ వ్యాప్తిని నివారించడంలో



ఆస్పిరిన్ తోడ్పడుతుందని సైంటిస్టులు వెల్లడించారు. అయితే క్యాన్సర్ కణాల వ్యాప్తిపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవే త్తలు తాజాగా ఈ విషయాన్ని గమనించినట్లు ప్రకటించారు. ఒకచోట మొదలయ్యే క్యాన్సర్ ట్యూమర్ పగిలి.. కణాలు వ్యాప్తి చెందుతుంటాయి. అవి బాడీలోని ఇమ్యూన్ సిస్టమ్ ను దెబ్బతీసి మనిషి మృతికి కారణం అవుతాయి. ఈ విషయంలో ఆస్పిరిన్ వలన వచ్చిన మంచి ఫలితాలను దృష్టిలో ఉంచుకుని.. మరింత అధ్యయనం చేయనున్నారు. ఎలుకల్లోని 810 జీన్స్ ను పరీక్షించారు సైంటిస్టులు. అందులో 15 జీన్స్ క్యాన్సర్ కణవ్యాప్తికి ప్రభావితం అవుతున్నట్లు గుర్తించారు. ARHGEF1 అనే ప్రోటీన్ ను విడుదల చేసే జీన్ లేకపోవడం వలన ఎలుకల్లో క్యాన్సర్ కణాల వ్యాప్తి తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. క్యాన్సర్ కణాలను గుర్తించి, వాటి వ్యాప్తిని అడ్డుకునే 'టీ సెల్' ను ఈ ARHGEF1 అనే ప్రోటీన్ తగ్గిస్తుందని సైంటిస్ట్ లు తేల్చారు.

అయితే ఈ ప్రోటీన్ ను టార్గెట్ చేసే డ్రగ్స్ ను తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు శాస్త్రవేత్తలు. టీ సెల్ పై ఈ ప్రోటీన్ ప్రభావం పడినప్పుడు కణాలు గడ్డకట్టే పరిస్థితి ఉంటుందని, ఈ పరిస్థితిని త్రోంబాక్సేన్ ఏ2 గా పిలుస్తున్నారు (TXA2). ఈ సిచువేషన్ వచ్చినపుడు ఆస్పిరిన్ సమర్థవంతంగా పనిచేస్తుందని, కణాలు వ్యాప్తి, గడ్డకట్టడంపై పోరాడుతుందని చెబుతున్నారు సైంటిస్ట్ లు. అంతేకాకుండా TXA2 ను తగ్గించి, టీ సెల్స్ కుచించుకుపోకుండా చేయడం వలన క్యాన్సర్ వ్యాప్తిని ఆస్పిరిన్ నివారిస్తుందని స్టడీలో తేలింది. ఎలుకలపై చేసిన ప్రయోగంలో సత్ఫలితాలు వచ్చినట్లు వెల్లడించారు సైంటిస్ట్ లు. దీనిపై మరింత అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# అమృత-ప్రణయ్ కేసులో కీలక విషయాలు వెల్లడించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్





**హైదరాబాద్ పెన్ పవర్:** మిర్యాలగూడలో సంచలనం సృష్టించిన అమృత-ప్రణయ్ పరువు హత్య కేసులో అనేక కీలక విషయాలను అప్పటి నల్గొండ ఎస్పీ, ఐపీఎస్ అధికారి రంగనాథ్ (ప్రస్తుతం హైడ్రా కమిషనర్) వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తులో ఎదురైన సవాళ్లు, మారుతీరావు ప్రవర్తన, కేసును ఛేదించిన విధానం గురించి ఆయన వివరించారు. ఈ కేసులో అన్ని కోణాలు ఉన్నాయని, ఇది ఒక పరువు హత్య అని, కాంట్రాక్ట్ కిల్లర్లతో హత్య చేయించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థులు చాలా తెలివిగా వ్యవహరించారని రంగనాథ్ తెలిపారు. కేసు మొదట్లో చాలా గందరగోళంగా ఉందని, మారుతీరావు కూడా తనకు ఏమీ తెలియదని చెప్పాడని ఆయన అన్నారు.

దర్యాప్తు ప్రారంభించిన మూడు రోజుల్లోనే కేసును ఛేదించామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకున్నామని రంగనాథ్ తెలిపారు. ఈ కేసులో ఏ2 నిందితుడికి మరణశిక్ష, ఏ3తో పాటు మిగిలిన వారికి జీవిత ఖైదు పడటం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. నిజం ఎప్పుడూ నిజమేనని, ఎంత దాచినా అది బయటకు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. విజయవాడ ఆయేషా కేసును సీబీఐ విచారిస్తోందని, దానిపై తాను వ్యాఖ్యానించదలచుకోలేదని రంగనాథ్ అన్నారు. కేసు విచారణ సమయంలో పోలీసులు మేనేజ్ చేశారంటూ కొందరు నిరాధార ఆరోపణలు చేశారని, వాటిని పట్టించుకోకుండా నిజం నిలకడ మీద తెలుస్తుందనే నమ్మకంతో ముందుకు సాగామని ఆయన తెలిపారు.

డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారని, డిఫెన్స్ లాయర్లు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో ముందే ఊహించి వాటికి సమాధానాలు సిద్ధం చేశామని రంగనాథ్ చెప్పారు. ఛార్జ్ షీట్ దాదాపు 1600 పేజీలు ఉందని, దానిని పదిసార్లు మార్చామని ఆయన అన్నారు. మారుతీరావు తన కూతురిని అమితంగా ప్రేమించాడని, ఆ ప్రేమతోనే తప్పు చేశాడని రంగనాథ్ అన్నారు. మన పెంపకంలో ఏమైనా మిస్టేక్స్ ఉంటే గనుక వేరే వాడిని దానికి బాధ్యుడిని చేయడం అనేది ఎంతవరకు సమంజసం అనేది కూడా మారుతీరావుతో తాను చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కేసు తమకు ఒక లెర్నింగ్ లెసన్ అని, మానవ మనస్తత్వం, టీనేజ్ సైకాలజీ, కులాంతర వివాహాల్లోని సమస్యలను అర్థం చేసుకున్నామని ఆయన అన్నారు. 2019 జూన్‌లో ఛార్జ్ షీట్ దాఖలు చేశామని, విచారణ ఆలస్యమైందని కొందరు విమర్శించారని, అయితే పకడ్బందీగా దర్యాప్తు చేయాలనే ఉద్దేశంతోనే ఆలస్యమైందని రంగనాథ్ అన్నారు. మారుతీరావు తన అల్లుడిని తానే హత్య చేయించానని స్వయంగా ఒప్పుకున్నాడని ఆయన వెల్లడించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లినా ఈ కేసులో నిందితులకు శిక్ష తప్పదని రంగనాథ్ ధీమా వ్యక్తం చేశారు. దర్యాప్తు పక్కాగా చేసినందున ఎక్కడికి వెళ్లినా ఫలితం మారదని ఆయన అన్నారు.

# 60 ఏళ్లు దాటిన వృద్ధులు, 18 ఏళ్ల లోపు బాలికలతో సంఘాలు-

**హైదరాబాద్ పెన్ పవర్:** సమాజంలోని అన్ని వర్గాలతో విజయాన్ని పంచుకోవాలనే స్పష్టమైన సందేశంతో ఇందిరా మహిళా శక్తి మిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ప్రస్తుతం స్వయం సహాయక సంఘాల్లో 18 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న వాళ్లే చేరగలరు. ఇప్పుడు 15-18 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలను, వృద్ధ మహిళలను కూడా స్వయం సహాయక సంఘాల పరిధిలోకి తీసుకురానున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇందిరా మహిళా శక్తి మిషన్ పేరుతో ఈ డాక్యుమెంట్ విడుదల చేసింది. భవిష్యత్‌లో చేపట్టబోయే పనులకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేసింది. మహిళల కోసం ఏం చేయబోతోంది. ఏం చేసింది. వారి ఉపాధి కోసం చేపట్టబోయే పనులను అన్నింటినీ వివరించింది. 15 నుండి 18 సంవత్సరాల వయస్సు బాలికలు తెలంగాణలో లక్షల మంది ఉన్నారు. చాలా కీలకమైన ఈ దశలోని వారు వృద్ధిలోకి రావడానికి చేయూత ఇస్తామంటోంది ప్రభుత్వం. మంచి నిర్ణయాలు తీసుకునే దిశగా, మంచి వాతావరణం సృష్టించడం చాలా ముఖ్యం. అభివృద్ధి ప్రక్రియలో వారిని క్రియాశీల భాగస్వాములుగా చేయడం అవసరం. ఆరోగ్యం, పోషకాహారం, విద్య, ఉపాధి కోసం కొత్త, వినూత్న కార్యక్రమాలును రూపొందించాలని చూస్తోంది. వారిని సమగ్రంగా, సమన్వయ పద్ధతిలో శిక్షణ ఇస్తే సాధికారత సాధిస్తారని భావిస్తోంది. స్వయం సమృద్ధి సాధిస్తారని తెలుపుతోంది. అందుకే వారిని మహిళా స్వయం సహాయక సంఘాల్లో భాగం చేస్తామని ప్రభుత్వం తెలిపింది. జఔఎఅఇఈ భాగస్వామ్యంతో, తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో 15-18 సంవత్సరాల వయస్సు బాలికల సంఘాలు ఏర్పాటు చేస్తుంది. మంచి ఆరోగ్యం, పోషకాహారం, ఆర్థిక పరిజ్ఞానం, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇచ్చి సాధికారత కల్పించనుంది. యుక్తవయస్సులోకి వచ్చే సరికి సాధికారికత సాధిస్తారని పేర్కొంది. వయసు పెరగడం, మారుతున్న కుటుంబ పరిస్థితులతో చాలా మంది వృద్ధులను ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. ఒంటరిగా ఉంటూ ఆరోగ్య సంరక్షణ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వాళ్లకు వృద్ధుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది ప్రభుత్వం. వీటి ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక మద్దతు, తోటి వారి సహాయం లభిస్తుందని చెబుతోంది. వృద్ధుల స్వయం సహాయక సంఘాలు పొదుపు చేయడానికి, రుణాలను పొందడానికి, నైపుణ్యాలను పంచుకోవడానికి ఉపయోగపడతాయి. సీనియర్ సిటిజన్‌లకు గౌరవం, స్వావలంబన, అభివృద్ధిలో భాగస్వామ్యం లభించనుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయనుంది. తద్వార సభ్యులు సంతృప్తికరమైన జీవితాలు గడపడానికి వీలు కలుగుతుంది. తెలంగాణలో 15 లక్షల మంది వృద్ధులు వృద్ధాప్య పింఛన్లు పొందుతున్నారు. 7-8 లక్షల మంది సీనియర్ మహిళలు వృద్ధుల స్వయం సహాయక సంఘాల్లో చేరడానికి అవకాశం ఉంది. వృద్ధుల మహిళా సంఘాలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంచడానికి హస్తకళలు, వ్యవసాయం, చిన్న వ్యాపారాలతో ప్రోత్సహించనున్నారు.

## కరాటే వేడుకల్లో పాల్గొన్న నటుడు సుమన్

**సికింద్రాబాద్: పెన్ పవర్:** తార్నాకలో బ్రూస్లీ షాటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా 15వ వార్షికోత్సవ వేడుకలు, మెగా బెల్ట్ అవార్డింగ్ సెర్మనీ ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ ఎన్. శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హీరో సుమన్, పోలీసు అధికారులు డిఎస్పి లకావత్ దేవలా నాయక్, జైళ్ల శాఖ సూపరెండెంట్ శివకుమార్ గౌడ్ తదితరులు హాజరై పలువురికి బెల్టులు, సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ను ప్రమోషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను 11 సంవత్సరాల వయసు నుంచి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్న తన అనుభవాలను వివరించారు. కరాటేతో మెంటల్ అండ్ ఫిజిల్ ఫిట్నెస్, సెల్ఫ్ డిఫెన్స్తో పాటు దైర్యం, క్యారెక్టర్ నిర్మాణం చేసుకోవచ్చునన్నారు. విద్యతో పాటు క్యారెక్టర్ ఉంటేనే ఉన్నతమైన స్థానాలకు ఎదుగుతామన్నారు. కరాటే మాస్టర్ ఎండకు, చలికి, వర్షానికి జడియ కూడదన్నారు. అవతలి నుంచి నలుగు వ్యక్తులు కొడితే తట్టుకునే శక్తి రావాలి అదే మార్షల్ ఆర్ట్స్. కరాటే ప్రత్యేక అన్నారు... సెక్యూలర్ ఆర్ట్ గేమ్ మార్షల్ ఆర్ట్ అన్నారు. కష్టపడి పెంచిన తమ తల్లిదండ్రుల పేరును చెడగొట్టే డ్రగ్స్ కు్కు దూరంగా ఉండాలనీ యువతకు సూచించారు.

## శంషాబాద్ లో విమానానికి తప్పిన పెను ప్రమాదం

**రంగారెడ్డి: పెన్ పవర్:** శంషాబాద్ విమానాశ్రయంలో గోవా నుంచి వచ్చిన విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇండిగో ఎయిర్ లైన్స్ కు చెందిన 6ఇ6973 విమానం 150 మంది ప్రయాణికులతో గోవా నుంచి విశాఖపట్నం వెళ్తోంది. శంషాబాద్ నుంచి వెళ్తుండగా ఎటిసి అధికారులు ల్యాండింగ్ కు అవకాశం ఇచ్చారు. ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో పైలట్ హైడ్రాలిక్ గేర్ ను సిద్ధం చేశారు. ల్యాండింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్న సమయంలో మరో విమానం టేకాఫ్ అవుతుండడం గమనించి వెంటనే రివర్స్ టేకాఫ్ తీసుకున్నాడు. విమానం గాల్లోకి లేవడంతో పెను ప్రమాదం తప్పింది. గాల్లో పది నిమిషాలు పాటు విమానం చక్కర్లు కొట్టిన అనంతరం విమానం సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కొద్దిసేపటికి విమానం విశాఖపట్నం వెళ్లిపోయింది.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. దుష్ప్రచారాలను మానుకోండి:

**హైదరాబాద్ పెన్ పవర్:** కిషన్ రెడ్డి గారు.. మీరు ఒక బాధ్యతగల సెంట్రల్ క్యాబినెట్ మినిస్టర్ గా ఉన్న మిమ్మల్ని చూస్తుంటే మీ తోటి ఎంపీ బండి సంజయ్ లా మాట్లాడుతూ తానల ప్రవర్తిస్తూ తన స్టైల్ లో మాట్లాడుతూ వారి బాటలో నడుస్తున్నట్టు కనబడుతుందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నిన్న భారతదేశం కప్పు గెలిచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా సెలబ్రేట్ చేసుకుంటురు, ట్యాంక్ బండ్ పై కూడా చాలామంది యువత చేరి అక్కడ కూడా విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నా విషయాన్ని మనం గమనించాం. దిల్సుఖ్నగర్ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ నీ కంట్రోల్ చేయడానికి పోలీసులు తీసుకున్నటువంటి చర్యను తప్పుపడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి క్రికెట్ గెలవడానికి ఇంట్రెస్ట్ లేదని దుష్ప్రచారం చేస్తున్నారు. మీరు ఒక బాధ్యత గల వ్యక్తిగా ఉండి కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారాలను చేయడాన్ని తప్పు పడుతున్నాం. మీరంటే మా పార్లమెంట్ సభ్యులందరికీ మాకు చాలా గౌరవం మీరు ఇలాంటి చిల్లర మల్లర రాజకీయాలు చేసి, పనికిరాని విషయాలను , వాస్తవాలు లేని మాటలు మాట్లాడటాని మేం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## మళ్లీ బంగారం జంప్

**హైదరాబాద్, మార్చి 10 పెన్ పవర్::** డాలర్ వీక్‌గా మారడంతో పాటు పసిడిపైపు పెట్టుబడులు పరుగులు పెడుతుండే సరికి గ్లోబల్ మార్కెట్‌లో గోల్డ్ రేటు కాస్త పెరిగింది. ప్రస్తుతం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 2,918 డాలర్ల దగ్గర ఉంది. ఈ రోజు మన దేశంలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 110 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 కేరెట్లు) ధర 100 రూపాయలు, 18 కేరెట్ల బంగారం రేటు 90 రూపాయల చొప్పున పెరిగాయి. ఈ లెక్కన, 100 గ్రాముల ప్యూర్ గోల్డ్ (24ఐ) ధర ఈ రోజు రూ. 1100 జంప్ చేసింది. కిలో వెండి రేటు 100 రూపాయలు తగ్గింది.హైదరాబాద్‌మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 87,820 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,500 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ. 65,870 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో రూ. 1,08,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 87,820 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ. 80,500 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ. 65,870 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ. 1,08,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

## కోతుల బెడద నుండి రక్షించాలి

## కలెక్టర్ కు కొండాపూర్ ప్రజల వినతి



**జగిత్యాల, పెన్ పవర్::** అన్ని రకాల పంటలను నాశనం చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న కోతుల బెడద నుండి రక్షించాలంటూ రైతులు, ప్రజలు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు మొరపెట్టుకున్నారు.జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామస్థులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కోతుల నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.గ్రామాల్లో అరుతడి పంటలు,క ూరగాయలు, పప్పుదినుషు పంటలు వేస్తే కోతులు తినడమే కాకుండా పంటలను నాశనం చేస్తున్నాయని వాపోయారు.చివరికి వరి పంట వేసిన పొట్ట దశలో ఉన్న వరిని కోతులు తింటూ రైతులకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఇళ్లల్లో చొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయని, తినుబండారాలను ఎత్తుకు పోతున్నాయని, అలాగే వంట చేస్తున్న మహిళలను గాయపరుస్తున్నాయని వారు కలెక్టర్ కు వివరించారు.కోతుల బాధనునీడీ ప్రజలను కాపాడాలని కోరారు.జగిత్యాల జిల్లాలోని ప్రజలు, రైతులు స్పందించి కోతుల నిర్మూలనకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువద్దామని కొండాపూర్ గ్రామస్థులు కోరారు.

## రాశిగా పోసిన మిర్చికి మంట

**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో కళ్లంలో ఆరబెట్టిన మిర్చిని తగలబెట్టారు గుర్తుతెలియని దుండగులు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం చెప్తున్నారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు పురుషోత్తం కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం.. సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి..ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# అసెంబ్లీకి సారొస్తున్నారు... వ్యూహాలు రెడీ చేస్తున్న కేడర్

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రంగంలోకి దిగారు.. దీంతో సారొస్తారొస్తారు.. అని గులాబీ దళం మాంచి జోష్ మీదున్నది. ఫామ్‌హౌస్ నుంచి ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారనే సంకేతాలొచ్చాయి. ఏప్రిల్ 17న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ నేతలతో జరిగిన భేటీలో కీలక సూచనలు చేశారు కేసీఆర్. ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం ద్వారా మళ్లీ ఉద్యమ పంథాలో విజృంభించాలని పథక రచన చేశారా? అందులో భాగంగానే పోరుగడ్డ ఓరుగల్లును పొలిటికల్ పొలికేకకు వేదికగా నిర్ణయించారా? ఇదంతా ఒక వైపు. అంతకన్నా ముందు అసెంబ్లీ సమావేశాలకు కేసీర్ హాజరు కాబోతున్నారనే చర్చ మరో ఎత్తు? అయితే.. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో మంగళవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ భేటీ కానుంది. అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అంశాలు.. సర్కార్‌పై సంధించాల్సిన ప్రశ్నలు..

అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు కేసీఆర్.. అయితే.. డైరెక్షన్ మాత్రమే కాదు డైరెక్ట్‌గా సభకు వస్తారంటున్నారు బీఆర్ఎస్ నేతలు.జటీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల వేళ కేసీఆర్ టోన్‌తో పొలిటికల్ సీన్ మారింది. బీఆర్ఎస్‌కు ప్రస్తుతం సభలో ఉన్న బలం-బలగం ప్రకారం ఒక సీటు గెలవచ్చు. రెండో అభ్యర్థిని నిలబెడితే ఎలా వుంటుందనే చర్చను ఫామ్‌హౌస్ మీటింగ్‌తో తెరపైకి తెచ్చారు. తద్వారా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలనే వ్యూహామా? ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ఝలక్ ఇచ్చే ఎత్తుగడా? అనే డిస్కషన్స్ నడిచాయి.ఎమ్మెల్యే కోటాలో బీఆర్ఎస్ రెండు సీట్లకు పోటీ చేస్తుందా?..అని పొలిటికల్ డొమైన్‌లో చర్చకు తావు తీసిన కేసీఆర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రావణ్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం ద్వారా తన మార్క్ చాటుకున్నారనేది నడుస్తోన్న టాక్. మరి ఇంతకీ గులాబీ దళం చెప్తున్నట్టుగా బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరుకావడం ఖాయమేనా? అయితే సభలో ఆయన వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయి..? రైతు రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కులగణన, బీసీ రిజర్వేషన్.. ఎస్సీ వర్గీకరణ బిల్లు, కాళేశ్వరం, ఎస్ఎల్‌బీసీ, రాష్ట్ర అప్పులు.. ఇలా కీలక అంశాలపై సభలో గళమెత్తడం సహా.. ఔర్ ఏక్ దక్కా అనే రేంజ్‌లో మళ్లీ ఉద్యమ పంథాలో విజృంభిస్తారా? అనే చర్చయితే జోరందుకుంది. ఇదంతా బీఆర్ఎస్ఎల్పీ భేటీలో ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికై అధిక నిధులు కేటాయించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** దేవనకొండ:- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు కేటాయించిన అరకొర నిధుల కేటాయింపు వల్ల జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు ఆరోపించారు. సోమవారం సిపిఐ జిల్లా సమితి పిలుపులో భాగంగా దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల నాయకులు బి.యెస్.అబ్బాస్ అధ్యక్షతన నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తయిందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో 2025..26 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులు వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్ ప్రాజెక్టుకు, గురు రాఘవేంద్ర ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేసి కరువు, వలసలు నివారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారని పేర్కొన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా నిధులు కేటాయించకుండా ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని అన్నారు.జిల్లాలో పశ్చిమ ప్రాంతం పూర్తిగా కరువు కాటకాలకు నిలయంగా మారి




సాగునీరు,త్రాగునీరు దొరకక ప్రజలు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి 13 జిల్లాల్లో సోషల్ ఎకనామిక్ సర్వే తెలిపిన నివేదికలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేదరికం ఉన్న జిల్లాగా కర్నూలు జిల్లా నమోదు కావడం చాలా ప్రమాదకరంగా ఉందన్నారు.ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో కర్నూలు జిల్లా అభివృద్ధికి,సాగునీటి ప్రాజెక్టులు వేదవతి,ఆర్డిఎస్ కుడి కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, ఎల్ ఎల్ సి, హెచ్ ఎల్ సి కాలువలకు , జిల్లాలో అన్ని ప్రాంతాల్లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అధిక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరంఉందన్నారు. పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే లక్షలాది ఎకరాలకు సాగునీరు ప్రజలకు త్రాగు నీరు లభిస్తుందన్నారు. బడ్జెట్లో సాగునీటి ప్రాజెక్టులకు జిల్లా సమగ్ర అభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి కి కేవలం 30 కోట్లు విదిల్చి చేతులు దులుపుకోవడం చాలా అన్యాయమన్నారు. కే.సీ. కెనాల్ ఆయకట్టు భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, కర్నూలు నగరానికి త్రాగునీరు అందించాల్సిన గుండ్రేవుల రిజర్వాయర్ కు బడ్జెట్లో గుండు సున్న చుట్టారని తెలిపారు.దీని కారణంగా రాబోయే కాలంలో జిల్లా మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో సవరణలు చేసి జిల్లా అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి, నూతన పరిశ్రమలు ఏర్పాటుకు నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు వీరాంజనేయులు, మహబూబ్ బాషా, కోదండ, శంకర్, రహమతుల్లా, శేఖర్, విజయ్, రామాంజనేయులు, దస్తగిరి, భాస్కర్, వీరేష్, కోదండ, రాముడు తదితరులు పాల్గొన్నారు.